# అవసరతలో ఉన్న వారికి సహాయం చేయడానికి కాపరులు పరిచారకులను నియమిస్తారు.

క్రైస్తవ సహవాసాలలో రెండు రకాల నాయకులుంటారు;
పెద్దలు మరియు పరిచారకులు; స్తెఫెను మరియు ఫీబేలవలె

పిల్లలకు బోధించేవారు D1b పాఠం చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** "ప్రభువైన యేసూ నీ శరీరమైనటువంటి సంఘంలో పరిచారకులను లేవనెత్తు. అవసరతలో ఉన్నవారికి సహాయం చేయడానికి వారిని నియమించి ప్రోత్సహించడానికి మాకు సహాయం చేయి."

**1. పరిచారకులను నియమించి వారిని పరిచర్యలో ప్రోత్సహించడానికి దేవుని వాక్యంతో సిద్ధపడండి.**

**అపొస్తలుల కార్యములు 6:1-6** చదివి క్రింది విషయాలు కనుక్కోండి. *(ప్రతి ప్రశ్నకు జవాబు ఇవ్వబడింది)*

- సంఘ పెద్దల మరియ పరిచారకుల ప్రాముఖ్యమైన పనులేమిటి? *(పెద్దలు దేవుని వాక్యం బోధిస్తారు; పరిచారకులు నిజజీవితంలో, ఆచరణాత్మకంగా అవసరాలు తీరుస్తారు)*



- విశ్వాసులు పరిచారకులుగా ఎలా నియమించబడతారు? *(సంఘం వారిని ఎన్నుకొంటుంది. పెద్దలు వారిమీద చేతులుంచి ప్రత్యేకిస్తారు)*

**రోమా 16:1-2లో** అపొస్తలుడు పరిచారకులను గూర్చి ఏమని భావిస్తున్నాడో తెలుసుకోండి.

- స్త్రీలు పరిచారకులు కావచ్చునా *(1వ వచనం)*
- ఫీబేకు ఎటువంటి పేరుంది? *(2వ వచనం)*

**ఫిలిప్పి 1:1-2లో** ఫిలిప్పి సంఘంలో ఉన్న రెండు రకాల సేవకులను గూర్చి తెలుసుకోండి *(పెద్దలు మరియు పరిచారకులు)*

**1 తిమోతి 3:8-13లో...**

- పరిచారకులకుండవలసిన అర్హతలు *(8-11 వచనాలు)*
- పరిచారకులుగా పనిచేసినందుకు దొరికే బహుమానాలు ఏమిటో తెలుసుకోండి *(12-13 వచనాలు)*

**1 పేతురు 4:8-11లో** క్రింది విషయాలు కనుక్కోండి.

- రెండు రకాల ఆత్మీయ వరాలు *(మాట్లాడడం, సేవచేయడం)*
- పరిచారకులు యేసు యొక్క ఏ ఆజ్ఞకు లోబడతారు? *(ప్రేమ)*
- పరిచారకులుగా సేవచేసే వారికి దేవుడు ఏమిస్తాడు? *(కృప మరియు బలం)*

**2. పరిచాకులను నియమించి వారిసేవలో ప్రోత్సహించడానికి మీ జతపనివారతో కలిసి కార్యక్రమ ప్రణాళిక తయారు చేసుకొండి:**

దేవుడిచ్చే బలంతో అవసరతలో ఉన్నవారికి సంతోషంగా సేవ చేయగల పరిచారకులను లేవనెత్తమని మీ తోటి సేవకులతో కలిసి ప్రార్థించండి.

మీ సహవాసంలోని విశ్వాసుల యొక్క మరియు మీరు నివసించే ప్రాంతంలోని ప్రజల యొక్క అవసరాలను తెలుసుకొండి. వాటిని మీ సంఘం తీర్చగలదేమో ఆలోచించండి.

విశ్వాసులెవరైనా ఏదైనా సమస్యను గూర్చి ఫిర్యాదు చేస్తే వారి సమస్యను పరిష్కరించడానికి ఏం చేయవచ్చో కలిసి చర్చించండి. ఎవరు ఆపని చేయాలో ఆలోచించండి.

మీ సంఘం కొరకు మీరు చేయగల కొన్ని పనులను గూర్చి చర్చించండి. మీరు మీ తోటి సేవకులు దేవుని వాక్యం ధ్యానించలేనంతగా పనిలో మునిగి వుంటే విశ్వాసులందరికొరకు ప్రార్థించడానికి మరియు సహవాసం ఎదగడానికి అవసరమైన సహాయం చేయడానికి మీ సమయాన్ని ఎలా కేటాయించుకోవాలో చర్చించండి.

ఇతరులకు సహాయం చేయాలన్న కోరిక మరియు తలాంతులు గల విశ్వాసులను గూర్చి చర్చించండి. ఆ తర్వాత వారికొరకు ప్రార్థించండి.

ఆ తరువాత ఆ విశ్వాసులను కలిసి ఇతరుల అవసరతలను తీర్చాలన్న దర్శనం గూర్చి వారితో మాట్లాడండి.

**హెచ్చరిక:** డబ్బేమీ చెల్లించకుండా విశ్వాసులతో మీ ఇంటి తోటలోనో లేదా వ్యాపారంలోనో పనిచేయించే ప్రణాళిక తయారుచేయకండి.

**3. మీ తోటి పనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారుచేయండి.**

**అపోస్తలుల కార్యములు 6:1-6లో** నుండి మొదటి పరిచారకుల కథను చెప్పండి లేదా చదవండి.

పిల్లలు తాము సిద్ధపర్చిన నాటికను పెద్దల ముందు ప్రదర్శించాలి. వారిని ప్రశ్నలు కూడా అడగవచ్చు.

పరిచారకులను గూర్చి క్రొత్త నిబంధన ఏం చెప్తుందో 1 భాగంలోని ఉదాహరణలను ఉపయోగించి విశ్వాసులకు వివరించండి.

**అపొ.కా. 9:36-42**నుండి దోర్కా కథను చెప్పండి లేదా చదవండి. నిస్సహాయులకు, అవసరతలో ఉన్న వారికి పరిచర్య చేయడంలో సంతోషించే వారి ద్వారా తన ప్రజలకు సేవ చేయడం ప్రభువైన యేసు ఎంతగా ఇష్టపడతాడో అది వివరిస్తుంది.

ఇతర విశ్వాసులు తమకు చేసిన పరిచర్యను గూర్చి విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

ఒకవేళ ఒక విశ్వాసి పరిచారకునిగా లేదా పరిచారకురాలుగా ఉండడానికి అంగీకరిస్తే మీరు మరియు సంఘ పెద్దలు ఆరాధన సమయంలో వారిమీదచేతులుంచి ప్రార్థించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి మార్కు 10:43-45 చదవండి.

అందరు కలిసి మార్కు 10:45 **కంఠస్థం చేయండి.**

ఇద్దరు లేదా ముగ్గురు చిన్న చిన్న గుంపులుగా ఏర్పడి ఒకరినొకరు ప్రోత్సహించుకొని ఒకరికొరకొకరు ప్రార్థించండి. కార్యక్రమ ప్రణాళికను నిర్ధారించండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net